# టీజీ ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

## 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ..

## జూన్ 1న అర్హత పరీక్ష



టీజీఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి, కన్వీనర్ వెంకట్రామ్‌రెడ్డి

కేయూ క్యాంపస్: బీఈడీ (రెండేళ్లకోర్సు)లో ప్రవేశానికి సంబంధించి టీజీ ఎడ్‌సెట్–2025 నోటిఫికేషన్ విడుదలైంది. కాకతీయ యూనివర్సిటీ నిర్వహించనున్న ఈ అర్హత పరీక్షకు సంబంధించిన వివరాలను ఆదివారం వర్సిటీ అకడమిక్ కమిటీ హాల్‌లో టీజీ ఎడ్‌సెట్ చైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి, కన్వీనర్ ప్రొఫెసర్ బి.వెంకట్రామ్‌రెడ్డి వెల్లడించారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 12 నుంచి ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అప్లికేషన్ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.750, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ విద్యార్థులు రూ.550 చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. అపరాధ రుసుము లేకుండా మే 13 వరకు అవకాశముందని, రూ.250 అపరాధ రుసుముతో మే 20వ తేదీ వరకు, రూ.500 అపరాధ రుసుముతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హతలు, సిలబస్ మోడల్ పేపర్, ఆన్‌లైన్‌లో అప్లికేషన్ సబ్మిషన్‌కు సంబంధించి వివరాలు హెచ్‌టీటీపీఎస్://ఎడ్‌సెట్.టీజీసీహెచ్‌ఈ.ఏసీ.ఇన్‌లో చూడాలని వివరించారు. జూన్ 1న రెండు సెషన్లలలో అర్హత పరీక్ష ఉంటుందని, మొదటి సెషన్ ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) ఉంటుందని పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ వి.రామచంద్రం, వర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ టి.మనోహర్, విద్యాకళాశాల డీన్ రాంనాథ్‌కిషన్, దూరవిద్యాకేంద్రం డైరెక్టర్ బి.సురేష్‌లాల్, పరీక్షల నియంత్రణాధికారి కె.రాజేందర్, కేయూ అభివృద్ధి అధికారి వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, సోమవారం 10 మార్చి 2025

# ఎడ్‌సెట్ నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల

హనుమకొండ చౌరస్తా, మార్చి 9: బీఈడీ కోర్సులో ప్రవేశాలకు ఎడ్‌సెట్-2025 షెడ్యూల్‌ను ఆదివారం కాకతీయ యూనివర్సిటీలో వైస్ చాన్స్‌లర్ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం, ఎడ్యుకేషన్ డీన్ రాంనాథ్‌కిషన్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ మనోహర్, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ సురేశ్‌లాల్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ వాసుదేవరెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్, ఎడ్‌సెట్-25 కన్వీనర్ వెంకట్రాంరెడ్డితో కలిసి విడుదల చేశారు. నేడు నోటిఫికేషన్‌ను తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ విడుదల చేయనుంది. దరఖాస్తుల ప్రక్రియ మార్చి 12 నుంచి మే 13 వరకు కొనసాగనుంది. దరఖాస్తులు https://edcet.tgche.ac.in వెబ్‌సైట్ అందుబాటులో ఉన్నాయి. ఆలస్య రుసుం లేకుండా మే 13 వరకు, మే 20 వరకు అపరాధ రుసుం రూ.250, మే 24 వరకు రూ.500తో చెల్లించుకోవచ్చు. కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జూన్ 1న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటలకు రెండు సెషన్లలో ఎడ్‌సెట్ నిర్వహించనున్నారు.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • సోమవారం 10 మార్చి 2025

# ఎడ్‌సెట్ షెడ్యూల్ విడుదల

**ఈ నెల 12 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

కేయూ క్యాంపస్, హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా బీఈడీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీజీ ఎడ్‌సెట్-2025) షెడ్యూల్ విడుదలైంది. ఆదివారం వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్, ఎడ్‌సెట్-2025 చైర్మన్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, ఎడ్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బైరు వెంకట్రామిరెడ్డి దీనిని విడుదల చేశారు. ఈ నెల 12 నుంచి ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులను స్వీకరిస్తామని కన్వీనర్ పేర్కొన్నారు. మే 13 వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని, రూ.250 అపరాధ రుసుముతో మే 20 వరకు, రూ.500తో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జూన్ 1న రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తామని.. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జనరల్ అభ్యర్థులకు రూ.750, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ కేటగిరీ అభ్యర్థులందరికీ రూ.550 ఫీజు ఉంటుందన్నారు. పరీక్షలు కంప్యూటర్ ఆధారితంగా జరుగుతాయని తెలిపారు. ఈసారి ఎడ్‌సెట్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది.

హైదరాబాద్ • ఆదివారం 9 మార్చి 2025 ఆంధ్రజ్యోతి

# 376 బీటెక్ అడ్మిషన్లకు సర్కారు ఆమోదం

## ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

**హైదరాబాద్ సిటీ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి):** గతేడాది అక్టోబరులో హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు పలు ఇంజనీరింగ్ కాలేజీల్లో స్పాట్ ద్వారా చేరిన 376మంది విద్యార్థుల అడ్మిషన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తాజాగా ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని ఇంజనీరింగ్ కాలేజీలు తమ సంస్థల్లో సీట్ల పెంపునకు గతేడాది ఏఐసీటీఈ నుంచి అనుమతులు తెచ్చుకోగా, 14 కళాశాలల్లో సుమారు 4,500 ఇంజనీరింగ్ సీట్లకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం అనుమతించలేదు. దీంతో ఆయా కాలేజీల యాజమాన్యాలు న్యాయస్థానాలను ఆశ్రయించగా, ఏఐసీటీఈ అనుమతుల మేరకు కళాశాలల్లో సీట్లను భర్తీ చేసుకోవచ్చని హైకోర్టు తీర్పును వెలువరించింది. అప్పటికే ప్రభుత్వం నిర్వహించే కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తి కావడంతో.. సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహించుకోవాలని కాలేజీలకు సూచించింది. ఈ మేరకు నాడు స్పాట్ అడ్మిషన్ల ద్వారా 376మంది విద్యార్థులు ఆ కాలేజీల్లో చేరగా, వారి అడ్మిషన్లను రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆమోదించింది. ఒకవైపు స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన విద్యార్థులు మొదటి సెమిస్టర్ పరీక్షలు రాసి నెలరోజులు పూర్తయినా, ఫలితాల వెల్లడికి ఆటంకం ఏర్పడింది. ప్రభుత్వం తాజాగా జారీచేసిన ఉత్తర్వులతో విద్యార్థుల ఫలితాలను వెలువరించేందుకు మార్గం సుగమమైందని కాలేజీల ప్రిన్సిపాళ్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో 47, సీఎంఆర్ సెట్‌లో 34, సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో 23, సీఎంఆర్ఐటీలో 20, మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 51, మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో 40, ఎంఆర్ఈసీలో 8, ఐఏఆర్ఈలో 52, ఎంఎల్ఆర్ఐటీలో 37, ఎంఎల్ఆర్ఐటీఎంలో 6, సెయింట్ మార్టిన్‌లో 13, అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో 11, విద్యాజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 34 అడ్మిషన్లకు ఆమోదం తెలిపినట్లు విద్యాశాఖ కార్యదర్శి యోగితా జారీచేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

ప్రభాత వెలుగు
సోమవారం | హైదరాబాద్
10.03.2025
www.v6velugu.com



# 12 నుంచి ఎడ్ సెట్ అప్లికేషన్లు

○ **నోటిఫికేషన్ రిలీజ్ చేసిన కేయూ వీసీ, కన్వీనర్**

**కేయూ క్యాంపస్, వెలుగు:** బీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్ 2025కు ఈ నెల 12 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని కాకతీయ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం కేయూ వీసీ కె.ప్రతాప్‌రెడ్డి, కన్వీనర్ బి.వెంకట్రామ్‌రెడ్డి వర్సిటీ అధికారులతో కలిసి టీజీ ఎడ్ సెట్ నోటిఫికేషన్‌ను రిలీజ్ చేశారు. ఈ నెల 12 నుంచి మే 13వ తేదీ వరకు ఎలాంటి ఫైన్ లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.250 లేట్ ఫీజుతో మే 20వ తేదీ వరకు, రూ.500 లేట్ ఫీజుతో మే 24వ తేదీ వరకు అప్లై చేసుకొనే చాన్స్ ఇచ్చారు. అర్హత కలిగిన అభ్యర్థులంతా ఆన్ లైన్ లో దరఖాస్తులు సబ్మిట్ చేయాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ.550, మిగతా వాళ్లు రూ.750 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. కాగా, జూన్ 1వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్లలో ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించనున్నారు.

హైదరాబాద్ • సోమవారం, 10 మార్చి 2025 ఆంధ్రజ్యోతి

# వర్సిటీలకు ఐదేళ్ల విజన్ అవసరం

## ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ప్రతీ విశ్వవిద్యాలయానికి కనీసం ఐదేళ్ల విజన్ అవసరమని, యువతకు ప్రమాణాలతో కూడిన ఫ్యూచరిస్టిక్ ఎడ్యుకేషన్ అందిస్తే దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి అన్నారు. అందుకు తగిన మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఎంఎన్ఆర్ యూనివర్సిటీ సెంట్రల్ అడ్మిషన్ కార్యాలయాన్ని కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్‌కు అధిక జనాభా భారం కానే కాదని, విద్యా వ్యవస్థను పటిష్ఠం చేస్తే మేలైన ఫలితాలు పొందవచ్చన్నారు. కొవిడ్ విద్యా వ్యవస్థను ప్రభావితం చేసిందని, అది విసిరిన సవాళ్లను ఎదుర్కొనేలా సిలబస్ రూపొందించాలని విద్యా సంస్థలకు సూచించారు. విజ్ఞానం (నాలెడ్జ్), వినూత్నత్వం (ఇన్నోవేషన్) ఉన్నవారే ప్రపంచాన్ని శాసిస్తారని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్ఎన్ఆర్ వ్యవస్థాపకుడు ఎంఎన్ రాజు 50ఏళ్ల విద్యా ప్రస్థానం మీద రూపొందించిన స్ఫూర్తిదాయకమైన డాక్యుమెంటరీని బాలకిష్టారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ బ్రోచర్‌ను విడుదల చేసి, వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.



కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ఎంఎన్ఆర్ యూనివర్సిటీ అడ్మిషన్ ఆఫీస్‌ను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

35 మంది విద్యార్థులతో 1974లో తాను మొదలు పెట్టిన విద్యా సంస్థ యూనివర్సిటీ స్థాయికి చేరుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సంస్థ వ్యవస్థాపకుడు ఎంఎన్ రాజు అన్నారు. వీసీ ప్రొఫెసర్ కృష్ణాచలం, చాన్స్లర్ రవివర్మ, రిజిస్ట్రార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.